క్లుప్తంగా

మెడికల్ బిల్లులు మంజూరు చేయండి



నిజామాబాద్‌నాగారం: పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను మార్చి 31లోపు విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాందేవ్‌వాడలోని అసోసియేషన్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులలో నగదు రహిత వైద్యం అనుమతించని కారణంగా పెన్షనర్లు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధులు హనుమాండ్లు, ప్రసాద్‌రావు, సుదర్శన్‌రావు, ఈవీఎల్ నారాయణ, భోజరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



భీమ్‌గల్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు పలు రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండలంలోని సికింద్రాపూర్ పెద్దమ్మ కాడి తండా సర్పంచ్ సావిత్రితో పాటు పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో సోమవారం చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బొదిరె స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కుంట రమేశ్ ఉన్నారు.

ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలి



నిజామాబాద్ సిటీ: కవులు, రచయితలు నిరంతరం ఉద్యమస్ఫూర్తితో పని చేయాలని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా కవి ఘనపురం దేవేందర్ అన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల వార్షిక సాహిత్య సభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. సమాజంలో చైతన్య రాహిత్యం ముందుతరాలకు మంచిదికాదని ప్రజాచైతన్యానికి సాహితీవేత్తలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. సంఘ ప్రతినిధులు తూర్పు మల్లారెడ్డి, రూప్ కుమార్ డబ్బీకర్, పొట్లపల్లి శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, పొన్నాల బాలయ్య, కందుకూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి చేయూత



నిజామాబాద్‌నాగారం: నగరానికి చెందిన గంగా కిషోర్ గత కొన్నేళ్లుగా నరాల బలహీనతతో బాధపడుతున్నాడు. బాధితుడి వైద్య చికిత్స కోసం సోమవారం శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. సమితి సభ్యులు లక్ష్మన్, రవీందర్, ప్రవీణ్, రాజశేఖర్, అశోక్, చంద్రశేఖర్, నరహరి, లింగం ఉన్నారు.

అధ్వానంగా డ్రెయినేజీ



నిజామాబాద్‌నాగారం: డాక్టర్స్ కాలనీ మున్సిపల్ పార్క్ స్థలం పక్కన ఇటీవల డ్రెయినేజీ నీరు పోవటానికి జేసీబీతో కాలువ తీశారు. కానీ ఆ కాలువ ద్వార నీరు ఎటూ వెళ్లకపోవడంతో రోజుల తరబడి నిలిచి ఉంది. దీంతో దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమల బెడద తీవ్రమైందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రెసిడెంట్ పడకంటి రాము డిమాండ్ చేశారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ



ఖలీల్‌వాడి: నగరంలోని పెద్దబజార్‌లో సోమవారం తహఫుజ్ ఏ ఖత్మా ఏ నబూవత్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలు, వికలాంగులకు రంజాన్ సందర్భంగా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో స్ప్రే గన్‌తో రంగు చల్లుతున్న యువతి



హోలీ వేడుకల్లో మార్వాడీలు

సంబురంగా హోలీ

సాక్షి, నెట్‌వర్క్ : నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం రంగుల పండుగ హోలీని ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వివిధ రకాల రంగులను చిన్నా పెద్దా లేకుండా ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. డీజేలు ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. పలు గ్రామాల్లో పండుగ సంప్రదాయంలో భాగంగా చిన్న పిల్లలకు చక్కెర బెండ్ల హారం, కుడుకల పేర్లు వేశారు. జిల్లా కేంద్రంలో మార్వాడీ సమాజం ఆధ్వర్యంలో కెమికల్స్ లేని రంగులు, పూలతో వేడుకలను జరుపుకున్నారు. అలాగే మార్వాడి గల్లీలోని శ్రీసత్యనారాయణ మందిరంలో మార్వాడీ కుటుంబాలు అంతాకలిసి హోలీ పండుగను జరుపుకున్నారు. సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ, పూలు చల్లుకుంటూ భక్తీ గీతాలు పాడుతూ పండుగను జరుపుకున్నారు.జిల్లా జడ్జి సునీత కుంచాల నివాసంలో సిబ్బంది, న్యాయవాదులు హోలీ పండుగ నిర్వహించారు.



సుభాష్‌నగర్‌లో...

బీజేపీ కార్యాలయంలో..

నగరంలోని బీజేపీ కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుకున్నారు. డీజే పెట్టుకుని నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. అనంతరం ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలందరూ కొత్త రంగులతో సంతోషంగా గడపాలని అభిలషించారు. నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, మెట్టు విజయ్, బంటు రాము, ఇప్పకాయల కిషోర్, హరీష్‌రెడ్డి, దొంతుల రవి, చింతకాయల రాజేందర్, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో హోలీ వేడుకల్లో చిన్నారులు



పడకల్ గ్రామంలో..



నిజామాబాద్‌లోని పద్మానగర్‌లో..



డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



తెలంగాణ యూనివర్సిటీలో..



గోశాల వద్ద బ్యాండ్ వాయిస్తున్న యువకులు



నగరంలో పాటలు పాడుతూ మార్వాడీలు



కసాబ్‌గల్లీలో రాతిగుండును ఎత్తుతున్న యువకుడు





నగరంలోని బీజేపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నేతలు.. మహాలక్ష్మీనగర్ కాలనీలో..



డిచ్‌పల్లిలో చక్కెర బెండ్లు, కుడుకల పేర్లతో చిన్నారులు



నిజామాబాద్ నగరంలో..



కాకతీయ కళాశాలలో విద్యార్థుల కేరింతలు



నగరశివారులోని బోర్గాం(పి)లో..

వసూళ్ల లక్ష్యం చేరేనా?

- నిజామాబాద్ కార్పొరేషన్‌లో ఆస్తి పన్ను టార్గెట్ రూ. 42 కోట్లు
- ఇప్పటికే రూ. 35 కోట్ల వరకు వసూలు
- మరో ఐదు రోజులే గడువు



పన్ను వసూళ్లపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



కార్పొరేషన్ రిపోర్ట్

నగరంలో ఆస్తి పన్ను వసూలు చేస్తున్న డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, ఆర్వో నరేందర్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. అధికారుల ప్రత్యేక కార్యాచరణతో గతేడాదికి మించి ఈ ఆర్థిక సంవత్సరంలో పన్నులు వసూలయ్యాయి. పన్ను లక్ష్యం రూ.42 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.35 కోట్లు వసూలైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. పన్ను వసూళ్లకు ఐదు రోజుల గడువు మాత్రమే ఉండటంతో టార్గెట్‌ను సాధించడానికి అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

గతేడాది రూ.33 కోట్లే..

నిజామాబాద్ నగరంలో 60 డివిజన్లు, 84వేల నివాసాలు, 4లక్షల జనాభా ఉంది. గత ఏడాది కేవలం రూ. 33 కోట్లు మాత్రమే పన్ను వసూలైంది. ప్రస్తుతం ఇప్పటి వరకు సుమారు రూ. 35కోట్ల వరకు ఆస్తి పన్ను వసూళ్లు చేశారు. రాష్ట్రంలోనే ఆస్తి పన్ను వసూళ్లలో నగర మున్సిపల్ మూడో స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం మాత్రం నెల రోజుల నుంచి ఆస్తి పన్ను వసూళ్ల కోసం అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 49 రెవెన్యూ సిబ్బంది నిత్యం ఉదయం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు పన్నులు వసూళ్లు చేయడానికి తిరుగుతున్నారు. ప్రత్యేకంగా డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, ఆర్‌ఓ నరేందర్‌లు కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లతున్నారు. వడ్డీలపై 90శాతం వెసులుబాటు కల్పించడంతో మరింత అవగాహన కల్పిస్తు వసూళ్లు రాబట్టుతున్నారు. వడ్డీ మాఫీ ప్రకటించడంతో బకాయిలు చెల్లించేందుకు ప్రజలు కూడా ముందుకు వస్తున్నారు.

సెలవులు రద్దు..

ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో 5 రోజులు మాత్రమే గడువు ఉంది. రూ. 42 కోట్ల లక్ష్యాన్ని చేరడానికి, ఐదు రోజుల్లో రూ. 7కోట్ల వసూలు టార్గెట్‌తో అధికారులు ముందుకు వెళుతున్నారు. ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రత్యేకంగా పండుగ, ఆదివారాలు సెలవులు సైతం రద్దు చేశారు. ఎలాగైనా నిర్ణీత సమయంలో పన్ను లక్ష్యాన్ని చేరుకుంటామని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

నిరంతరం శ్రమిస్తున్నాం..

ఆస్తి పన్ను వసూళ్ల కోసం ఉద్యోగులు సెలవులను రద్దు చేశాం. అధికారులు, ఉద్యోగులు అందరు విధుల్లోనే ఉంటున్నారు. ఖచ్చితంగా ఆస్తి పన్ను అధిక మొత్తంలో వసూళ్లు చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నాం. మరో 5 రోజుల్లో రూ. 3 నుంచి రూ. 7కోట్ల వరకు ఆస్తి పన్ను వసూలు చేయడానికి కష్ట పడుతున్నాం. టార్గెట్‌ను చేరుకుంటాం.

– రాజేంద్రకుమార్, డిప్యూటీ కమిషనర్

నేటి చిత్రం..



నగరంలోని బస్టాండ్ వద్ద రోడ్లపై నిలిపిన ఆటోలు

అడ్డదిడ్డంగా ఆటోల పార్కింగ్

నిజామాబాద్ నగరంలోని బస్టాండ్ రోడ్డుపై ఆటోలను అడ్డదిడ్డంగా నిలపడంతో ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది వెంటనే స్పందించి ఆటోలు రోడ్లపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

వాహనాల తనిఖీ



ఆర్మూర్‌టౌన్: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కావడంతో అధికారులు ప్రతిరోజు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ ఉన్నందున పట్టణంలోని ఫ్లెయింగ్‌స్కాడ్ టీం అధికారి, మున్సిపల్ ఇరిగేషన్ డీఈ భూమేశ్ పలు వాహనాలను తనిఖీ చేశారు. నగదు, బంగారం, ఇతర వస్తువులు తమ వాహనాల్లో తీసుకెళ్తే అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. రూ. 50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామన్నారు. ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, విధి నిర్వహణలో ఉన్న అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

గ్రామాల్లో కుస్తీ పోటీలు



బోధన్/ నందిపేట్/ రుద్రూర్: జిల్లాలోని పలు గ్రామాల్లో హోలీ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను సోమవారం నిర్వహించారు. సాలూర మండలం హున్సాలో, నందిపేట మండలంలోని కంఠంలో కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి మల్లయోధులు కుస్తీ పోటీలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గ్రామ పెద్దలు విజేతలకు నగదు బహుమతి అందజేశారు. ప్రతి ఏడాది హోలీ రోజున కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు. రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్‌లో హోలీ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	68,000	వెండి (కిలో)	78,400
22 క్యారెట్స్	62,715	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	08	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

నేడు మండల సర్వసభ్య సమావేశం

బోధన్‌రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ సోమవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం కాముని పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజనలు చేశారు.

అయ్యప్ప స్వామికి..



కమ్మర్‌పల్లి: అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా జిల్లాలోని పలు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లోని ఋషికొండ అయ్యప్ప క్షేత్రంలో స్వామి వారికి అభిషేకం, డోలోత్సవం కార్యక్రమాలను భక్తులు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామి వారి ఉత్సవాలను తిలకించారు. ప్రత్యేక పూజలు చేశారు. బద్దం తిరుపతిరెడ్డి, బద్దం మోహన్‌రెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) – 1.45, 7.30, 10.30, ప్రేమలు (తెలుగు) – 4.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) – 10.25, 4.30 లైన్‌మన్ (తెలుగు) – 1.40, భీమా – 7.40, ప్రేమలు (తెలుగు) – 10.30
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) – 1.40, 10.40, లైన్‌మన్ – 7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) – 3.50, 10.15, ప్రేమలు (తెలుగు) – 7.00, సైతాన్ (హిందీ) – 12.50
స్క్రీన్-2	కుంగ్ ఫూ పాండా (ఇంగ్లీష్) – 5.10, 7.30, ప్రేమలు (తెలుగు) – 1.30 సైతాన్ (హిందీ) – 9.50
స్క్రీన్-3	లైన్‌మన్ (తెలుగు) – 7.10, 10.00, యమధీర (తెలుగు) – 1.10, యోధ (హిందీ) – 4.10
స్క్రీన్-4	గామి (తెలుగు) – 3.20 రజాకార్ (తెలుగు) – 12.05, 6.30, 9.45
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	నువ్వు నేను (తెలుగు)
లలితామహల్	ఓం భీమ్ బుష్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)